ప్రకాశం జిల్లా తేది:29.05.2024

**సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు:గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ఐపిఎస్ గారు**

**కౌంటింగ్ నేపథ్యంలో ఒంగోలు సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన గుంటూరు రేంజ్ ఐ.జి గారు**

త్వరలో సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ నేపథ్యంలో ఒంగోలు సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ఐపిఎస్ మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గార్లు సమావేశం నిర్వహించారు.

ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాలు, అక్కడి తాజా పరిస్థితులు మరియు ఎన్నికల సమయంలో జరిగిన సంఘటనలపై ఆరా తీశారు. గ్రామాలను తరుచూ సందర్శించి ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా, గ్రామాలు/కాలనీలలో ప్రశాంతత లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ రోజు సెక్షన్ 144 సిఆర్పిసి అమలు చేయాలని, గ్రామాల్లో/ముఖ్యమైన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, చెడు నడత కల్గిన వారిని బైండోవర్ చెయ్యాలని, కౌన్సిలింగ్ నిర్వహించాలని మరియు వారిపై నిఘా ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా క్రొత్త/అనుమానాస్పదంగా వ్యక్తులను తనిఖీ చేయాలని, చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టాలని, ఎన్నికల కౌంటింగుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎటువంటి సంఘటనలు తావులేకుండా ముందుస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను గుంటూరు రేంజ్ ఐ.జి గారు ఆదేశించారు.

అనంతరం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లను గుంటూరు రేంజ్ ఐ.జి గారు మరియు జిల్లా ఎస్పీ గార్లు సందర్శించారు. ఒంగోలు పార్లమెంట్, 8 అసెంబ్లీసెగ్మెంట్స్ కు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అక్కడ కంట్రోల్ రూమ్ మరియు ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాటులను పరిశీలించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు, అడిషనల్ ఎస్పీ రవి వర్మ(CID), ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు DSP యం కిషోర్ బాబు, CID డిఎస్పీలు CH.వెంకటేశ్వరరావు, యం.మోహన్ రావు, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.


POLICE




POLICE